Prepp
Your Personal Exams Guide

# APOnline Limited

**Notations :**

1.Options shown in green color and with ✔ icon are correct.

2.Options shown in red color and with ✖ icon are incorrect.

| | |
|---|---|
| **Question Paper Name :** | TT AND TE 0611S2 |
| **Subject Name :** | Paper III Test in Telugu and Test in English |
| **Creation Date :** | 2022-11-06 18:30:52 |
| **Duration :** | 180 |
| **Total Marks :** | 150 |
| **Display Marks:** | Yes |
| **Share Answer Key With Delivery Engine :** | No |
| **Actual Answer Key :** | Yes |
| **Calculator :** | None |
| **Magnifying Glass Required? :** | No |
| **Ruler Required? :** | No |
| **Eraser Required? :** | No |
| **Scratch Pad Required? :** | No |
| **Rough Sketch/Notepad Required? :** | No |
| **Protractor Required? :** | No |
| **Show Watermark on Console? :** | Yes |
| **Highlighter :** | No |
| **Auto Save on Console?** | No |
| **Change Font Color :** | No |
| **Change Background Color :** | No |
| **Change Theme :** | No |
| **Help Button :** | No |
| **Show Reports :** | No |
| **Show Progress Bar :** | No |

# Paper III Test in Telugu and Test in English

| | |
|---|---|
| **Group Number :** | 1 |
| **Group Id :** | 4390159 |
| **Is this Group for Examiner? :** | No |
| **Examiner permission :** | Cant View |
| **Show Progress Bar? :** | No |

## Telugu

| | |
|---|---|
| **Section Id :** | 4390159 |
| **Section Number :** | 1 |
| **Section type :** | Offline |
| **Enable Mark as Answered Mark for Review and Clear Response :** | Yes |
| **Maximum Instruction Time :** | 0 |
| **Sub-Section Number :** | 1 |
| **Sub-Section Id :** | 4390159 |
| **Question Shuffling Allowed :** | No |
| **Is Section Default? :** | null |

**Question Number : 1 Question Id : 4390151201 Question Type : SUBJECTIVE Consider As Subjective : Yes Calculator : None Response Time : N.A Think Time : N.A Minimum Instruction Time : 0**

**Correct Marks : 30**

ఈ క్రింది ఇచ్చిన ప్రశ్నల్లో ఒక ప్రశ్నకు 300 పదాలలో వ్యాసాన్ని రాయండి.

1.చేతిలో సెల్ ఫోను విప్లవం - గ్రంథాలయాల అవసరం

2. ప్రజాసాధికారత దిశగా భారతదేశం

| | |
|---|---|
| **Sub-Section Number :** | 2 |
| **Sub-Section Id :** | 43901510 |
| **Question Shuffling Allowed :** | No |

**Is Section Default? :** null

**Question Number : 2 Question Id : 4390151202 Question Type : SUBJECTIVE Consider As Subjective : Yes Calculator : None Response Time : N.A Think Time : N.A Minimum Instruction Time : 0**

**Correct Marks : 25**

ఈ క్రింది ఇచ్చిన సమాచారాన్ని 1/3 మూడోవంతుకు కుదించి రాయండి .ఈ సంక్షిప్తీకరణకు తగిన శీర్షికను పెట్టండి.(150పదాలు)

అరచేత అక్షి దాచిన సర్వజ్ఞుడితడు అని ఒక ప్రాచీన కవి గురించి వ్యాకరణవేత్త చెప్పిన మాట. నేడు మన అర చేతిలో ఉన్న సెల్ ఫోన్ కు సరిగ్గా సరిపోతుంది. ప్రపంచాన్ని క్షణాల్లోచూసే నేత్రంగా ఈరోజు మన చేతిలో ఉన్న సెల్ ఫోన్ మారింది. ప్రాచీన వాఙ్మయంలో మహిమలు ఉన్నవారికి ప్రపంచంలోని అన్ని విషయాలను దర్శించగలిగే శక్తి ఉంది అనుకునేవాళ్ళు. నేడు ఈ వెసులుబాటు అందరి చేతుల్లోకి ఇంటర్నెట్ ద్వారా చౌకగా వచ్చి చేరింది. దృశ్య శ్రవణ మాధ్యమంలో కంప్యూటర్, ఆండ్రాయిడ్ ఫోన్ల రూపంలో అందరికి చేరుకుంటోంది. అయితే ఈ సమాచారం మన చేతుల్లోకి రావడానికి చాలా దశలు దాటవలసి వచ్చింది. నిజానికి ఇంటర్నెట్ వ్యవస్థ సైనిక అవసరాల కోసం పుట్టింది. 1960వ దశకంలో అమెరికా సైన్యం వివిధ సైనిక స్థావరాలలో ప్రాణరక్షణ కోసం, వైద్యం కోసం, అదనపు బలగాల కోసం సమాచారాన్ని వెంటనే చేరవేయడానికి ఈ వ్యవస్థను ప్రారంభించింది. క్రమంగా ఎంతో మంది సాంకేతిక నిపుణుల కృషి తోనూ, ఎన్నో పరిణామాల అనంతరం ఈ రోజు మనం చూస్తున్న దశకు చేరుకుంది . నేడు 50 ఏళ్ల పైబడ్డ వయసులో ఉన్న వారు ఇటువంటి ఒక సాంకేతిక సమాచార విప్లవం మన చేతిలోకి వస్తుందని తమ చిన్నతనంలో ఊహించి ఉండరు.

ఆంగ్లంలో ఇంటర్నెట్ అనే పదానికి తెలుగులో అంతర్జాలం అనే మాట ఎక్కువగా వ్యాప్తిలోకి వచ్చింది . ఒక ఊరిలో ఇళ్లను కలపడానికి వీధి ఉంటుంది. వీధులన్నీ బాటలో కలుస్తాయి, బాటలన్నీ రహదారుల్లో కలుస్తాయి, రహదారులు జాతీయ అంతర్జాతీయ రహదారుల్లో కలుస్తాయి.ఈ బాటలన్నింటినీ మనం ఒక మ్యాప్ తీస్తే అది ఒక వల లాగా ఉంటుంది .అందుకే ఇంటర్నెట్ అనే పదాన్ని తెలుగులో అంతర్జాలంగా అనువదించారు. ఈ ఇంటర్నెట్టు అనే అంశానికి సంబంధించి కంప్యూటర్లలో ప్రధానంగా రెండు భాగాలు ఉంటాయి ఒకటి క్లయింట్లు, రెండు సర్వర్లు. మనం వ్యక్తిగతంగా ఉపయోగించుకునే కంప్యూటర్లని క్లైంట్స్ కంప్యూటర్స్ అంటారు. మొత్తం సమాచారాన్ని దాచి ఉంచి సరఫరా చేసే వాటిని సర్వర్లు అంటారు. అయితే ఇంటర్నెట్ , వెబ్ వేర్వేరు అంశాలు. కానీ వెబ్ , ఇంటర్నెట్టు అనే మాటల్ని ఒకే అర్థంలో వాడుతూ ఉంటాం. వరల్డ్ వైడ్ వెబ్ లేదా వెబ్ అనేవి ప్రపంచవ్యాప్తంగా హైపర్ టెక్స్ట రూపంలో నిల్వ ఉంచిన సమాచారాన్ని, కంప్యూటర్ లోని సర్వర్ల లోనూ వెబ్ సైట్లలోనూ ఉంచిన సమాచారాన్ని అనుసంధానం చేయడాన్ని వెబ్ అంటున్నారు. దీన్ని తెలుగులో వలగూడుగా అనువాదం చేశారు. ప్రపంచాన్ని కలిపిన రహదారులు ఇంటర్నెట్ లేదా అంతర్జాలం అయితే ఆ రహదారుల చుట్టూ ఉన్న చరాచర జగత్తుకు సంబంధించిన సమాచారాన్ని చూపించి ఇచ్చేది వెబ్. ప్రపంచ వ్యాప్తంగా ఈ సమాచారాన్ని నిక్షిప్తం చేసేది వెబ్ అయితే, దాన్ని ప్రసారం చేసేది అంతర్జాలం. ఇంటర్నెట్, వెబ్ ల సహకారంతో ఊహించనంత తక్కువ కాలంలో సమాచారాన్ని పొందుతున్నాం.

ఒకప్పుడు సమయం చూసుకోవడానికి వాచి, ఇష్టమైన సంగీతాన్ని వినడానికి టేప్ రికార్డర్, సమాచారం వినడానికి రేడియోలు.చూడానికి టీవీలు, బట్వాడా చేయడానికి పోస్ట్ ఆఫీసులు. ఒక్కొక్క పనికి ఒక్కొక్క ఎలక్ట్రానిక్ యంత్రం అవసరమయ్యేది. కానీ ఈరోజున ఈ ఎలక్ట్రానిక్ యంత్రాలు చేసే పనులన్నింటినీ కంప్యూటర్ తీర్చగలిగే పరిస్థితి వచ్చింది. ఇంటర్నెట్ వ్యవస్థ మొబైల్ ఫోన్ లోకి అందుబాటులోకి రావడంతో కోట్ల మందికి ఇంటర్నెట్ సేవలు అరచేతిలోకే అందుబాటులోకి వచ్చాయి. ఇంటర్నెట్ సదుపాయం వల్ల ఎవరికైనా ఎక్కడికైనా

సమాచారాన్ని క్షణాల్లో పంపవచ్చును. సమాచారమే కాదు ఆటలు, పాటలు, సినిమాలు, చిత్రాలు ఏవైనా పంపవచ్చు. ముఖాముఖి మాట్లాడుకోవచ్చు. ప్రపంచంలో ఉన్న వైజ్ఞానిక విద్యా సంబంధ సమాచారాన్ని తెలుసుకోవచ్చు. నిఘంటువుని, కొత్త సంస్కృతి అంతాన్ని క్షణాల్లో పొందవచ్చు. వెబ్ సైట్లు, బ్లాగులు ఇంటర్నెట్ ద్వారా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఎన్నో కంపెనీలు ప్రజల్లోకి చొచ్చుకుని పోయాయి. ఈ కామర్స్ను విస్తృత పరచడంలో ఇంటర్నెట్ ఎంతో సహాయపడుతుంది.

ఇక్కడ ఒక విషయాన్ని గమనించుకోవాలి. ఇంటర్నెట్కి అదుపులు ఏమీ లేవు. ఏ అభ్యంతరాలు పాటించకుండా ఇంటర్నెట్లో ఏ సమాచారాన్నైనా మంచి చెడుతో సంబంధం లేకుండా నిక్షిప్తం చేయవచ్చు,వ్యాప్తిచేయవచ్చు. అదుపులేని సమాచార దుష్ప్రభావం సమాజం మీద పడుతుంది. వైజ్ఞానిక భాండాగారం అయిన ఇంటర్నెట్ సరిగ్గా ఉపయోగించుకుంటే విజ్ఞానాన్ని, మెరుగైన సమాజాన్ని పొందవచ్చు. లొసుగుల్ని ఆధారం చేసుకుని దుర్వినియోగం చేసుకుంటే దుష్పరిణామాలు సంభవిస్తాయి.

## Telugu Comprehension

**Section Id :** 43901510
**Section Number :** 2
**Section type :** Offline
**Enable Mark as Answered Mark for Review and Clear Response :** Yes
**Maximum Instruction Time :** 0
**Sub-Section Number :** 1
**Sub-Section Id :** 43901511
**Question Shuffling Allowed :** No
**Is Section Default? :** null

**Question Number : 3 Question Id : 4390151203 Question Type : SUBJECTIVE Consider As Subjective : Yes Calculator : None Response Time : N.A Think Time : N.A Minimum Instruction Time : 0**

**Correct Marks : 20**

విషయ అవగాహన ప్రశ్నలు. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి. మొత్తం పది ప్రశ్నలు. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు

ఈ క్రింది విషయాన్ని అవగాహన చేసుకుని దీనికి సంబంధించిన ప్రశ్నలన్నిటికీ సమాధానం రాయాలి.

మానవ వికాసం లో చరిత్రకు చాలా ప్రాధాన్యత ఉంది . చరిత్ర రచన ప్రారంభమైన దగ్గరనుండి మానవ చరిత్రలో దేనికి ప్రాధాన్యతనిచ్చి చరిత్ర రచన చేయాలనే అంశంలో ఏక సూత్రత లేదు. బకిల్ అనే ఆంగ్ల చరిత్రకారుడు 1957లో హిస్టరీ ఆఫ్ సివిలైజేషన్ అనే తన పుస్తకంలో చరిత్ర రచన సిద్ధాంతాలు, పునాదులు అస్తవ్యస్తంగా ఉండడంతో చరిత్ర కూడా అస్తవ్యస్తం గానే ఉంది, అందుకే ప్రకృతి శాస్త్రాలు మానవులకు ఇచ్చిన ప్రయోజనం చరిత్ర ఇవ్వలేకపోతోంది  అని ఆయన అభిప్రాయపడ్డారు. చరిత్రని శాస్త్ర స్థాయికి పెంచాలన్న బకెల్ లక్ష్యం నెరవేరకుండానే ఆయన మరణించారు. వక్రీకరణకు చరిత్ర బానిసగా మారినంత మరే శాస్త్రరచన కాలేదు.

Prepp
Your Personal Exams Guide

స్వార్థ ప్రయోజనాలకోసం చరిత్ర వక్రీకరణకు గురైనదంటారు బకిల్. చరిత్ర రచన నిండా ఇటువంటి వక్రీకరణలు కనిపిస్తాయి.

చరిత్ర రచన కొత్త పంథాని అనుసరించింది. లీ,మెషిలీ అనే చరిత్రకారులు చరిత్ర వ్యక్తి, రాజ్యానికో, జాతీయ భావాల వైపో మితిమీరిన మొగ్గు చూపకుండా భూగోళ, ఖగోళ, భౌతిక, భూవిజ్ఞాన, మనోవైజ్ఞానిక, జంతు ,వృక్ష, రసాయన శాస్త్రాలను ఉపయోగించుకుని కొనసాగాలని చెప్పడమే కాకుండా ప్రయత్నించారు. చరిత్రకు శాస్త్ర బద్ధమైన సిద్ధాంత ప్రాతిపదిక ఏర్పాటు చేయడం కోసం ఇ.పి. షెనే అనే చరిత్రకారుడు కొన్ని అంశాలు ప్రతిపాదించాడు. నిరంతర కొనసాగింపు, అశాశ్వత అంశాలు, పరస్పర ఆధార అంశాలు, స్వేచ్ఛగా అసమ్మతి తెలిపే హక్కు, నైతిక ప్రగతి వంటివాటితో చరిత్ర మరింత శాస్త్రీయంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. నవీన చరిత్ర రచనలో కొన్ని సమస్యలు ఉన్నాయి. కొన్ని అంశాలకు అధిక ప్రాధాన్యత నివ్వడం, కొన్ని అంశాలకు అల్ప ప్రాధాన్యతనివ్వడం, కొన్నింటిని విస్మరించటం జరుగుతోంది. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ముందు జరిగిన సంఘటనలని బెర్నోడాట్ ష్మిట్ రెండు సంపుటాలుగా వెలువరించారు. హె.జి . వెల్స మానవ చరిత్రను ఆదిమ కాలం నుండి తన కాలం వరకు రచించారు. పరిమిత కాలానికి చెందిన అంశాన్ని సునిశితంగా చారిత్రక దృక్పథంతో పరిశీలించి చెప్పడం ష్మిట్ పద్ధతి. స్థూలంగా చరిత్రనంతా చెప్పడం వెల్స పద్ధతి. ఈ రెండు పద్ధతులు చరిత్ర రచనకు నవీన మార్గాన్ని సూచించాయి. దీనిలోనూ సమస్యలు ఉన్నాయి. ఒక రచయిత కొన్ని అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పించడం, కొన్ని అంశాలకు అల్ప ప్రాధాన్యత ఇవ్వటం, కొన్ని అంశాలు పట్టించుకోక పోవడం జరుగుతోంది.

మానవ సాంస్కృతిక వికాసాన్ని చెప్పడం నవీన చరిత్ర ప్రధానాంశాలలో ఒకటి.మానవ వికాసం అంటే మానవ నాగరికత అభివృద్ధి. నిజానికి నాగరికత ఎప్పుడు ప్రారంభమైంది, మానవుని అభివృద్ధికి ఆలోచనలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి అని నిర్ణయించడం విలువ కట్టడం చాలా కష్టమయిన పని .

జంతువుల వలె మానవులకు ఉద్వేగాలు ఉన్నాయి. సౌఖ్యము, తృప్తి ప్రధాన లక్షణంగా జంతువులలో కనిపిస్తుంది. మానవుడు ఈ రెండు స్థితులను అధిగమించి ఒక అనిర్వచనీయమైన గమ్యం వైపు ప్రయాణిస్తాడు. ఆ గ్రాహ్యమైన ఈ గమ్యాన్ని నాగరికత అనవచ్చు. నాగరికత గుణాల లో మొట్టమొదటిది మానవ మేధ. మేధ ఉన్న వ్యక్తులు అభ్యసించిన కొన్నిఅంశాలను అధిక సంఖ్యాకులు అనుసరించి ఆచరించడం వల్ల అవి సాంఘిక యదార్ధంగా రూపుదిద్దుకుంటాయి. దానినే నాగరికత అంటారని ప్రొఫెసర్.విన్.థార్న్. డైక్ అన్నారు . నైతిక భౌతిక ప్రగతినే నాగరికత అని ఎమర్సన్ విశ్వసించాడు. బెట్రాండ్ రస్సెల్ అనే ఆధునిక తాత్వికుడు శాస్త్ర అభివృద్ధి, శాస్త్ర ప్రాబల్యాన్ని నాగరికత అని భావించారు. మనిషి తన జీవితాన్ని సౌందర్యవంతం చేసుకోవడానికి, అర్థం చేసుకోవడానికి, తన దృష్టి మరల్చకుండా నిర్మాణాత్మక ప్రోత్సాహాన్ని పొందడానికి సమాజంలో చక్కటి భద్రత ,అస్తవ్యస్త స్థితి లేని పరిస్థితి ఉండాలి.

మానవ నాగరికత వికాసంలో చరిత్రకు, చరిత్ర అనుభవాలకు ప్రాధాన్యత ఉంది. ఒకరు రచన చేయాలంటే కాగితం, కలం, ఆలోచనల వారసత్వం గతం నుండి అందుకున్నపుడే సాధ్యమౌతుంది. ఏ శాస్త్రీయ పరిశోధనా ఫలితమైన గతం తాలూకూ పునాది మీద నిర్మించబడుతుంది. గతాన్ని అందించే చరిత్రకు ప్రాధాన్యత ఉంది.పరిశోధకుడు శ్రద్ధతో గతాన్ని పరిశీలించి వర్తమానాన్ని అర్థం చేసుకుని భవిష్యత్తు రూపురేఖలు కొంచమైనా ఊహించ గలగాలి.

మన సమాజంలో మూఢ విశ్వాసాలు విస్తారంగా వ్యాప్తిలో ఉన్నాయి. వెనుకటి రోజుల్లో కంటే వీటి ప్రభావం ప్రస్తుతం చాలా తగ్గింది. కానీ అట్లాస్ తన భుజస్కంధాల మీద భూమిని మోస్తున్నాడు అన్నా, నైలునది ఈజిప్ట్ ప్రజల కోసం గట్టులు దాటి ప్రవహించిందన్నా, తెలివైన వారు ఎవరూ ఇప్పుడు నమ్మరు. ఏది మూఢనమ్మకం, ఏది నమ్మకం, ఏది అనుభవజ్ఞానం అనే దానిమీద స్పష్టత ఉండాలి. ఈరోజు మన పూర్వీకుల అపూర్వ ప్రయోజనకర సంప్రదాయాలను ఆశ్చర్యంతో చూస్తూ గౌరవిస్తూ ఉన్నట్లుగా, మన సంప్రదాయాలను నాగరికతను

తరువాతి తరాల వారు ఆ భావంతోనే మనల్ని గౌరవిస్తారు. పురోగతి కొనసాగితే మనం ఆ స్థితిని ఆశించవచ్చు.

Q1 కొత్త చరిత్ర ప్రాధాన్యాంశాల్లో ఏది ముఖ్యం?

Q2 గతంతాలూకు అనుభవాలు నాగరికతాభివృద్ధికి ఎలా ఉపయోగపడుతాయి?

Q3 నాగరికత నిర్వచనాలను క్రోడీకరించండి?

Q4 .మానవ చరిత్ర రచన ఎటువంటి స్థాయిని చేరవలసి ఉంది?

Q5 నైలునది పొంగడం,అట్లాస్ తన భుజాలమీద భూమిని మోయడంను మీరు ఎలా పరిగణిస్తారు?

Q6 నాగరిక సంఘం అభివృద్ధి చెందాలంటే సమాజం ఏ స్థితిలో కొనసాగాలి?

Q7 చరిత్ర వక్రీకరణకు గురైంది అనడానికి మీకు తెలిసిన రెండు ఉదాహరణలు ఇవ్వండి?

Q8 జంతువుల,మానవుల ఉద్వేగాల్లో ఉన్న తేడా నాగరికతకు ఎలా సహకరించింది?

Q9 ప్రొఫెసర్.లిన్ థార్న్ డైక్; బెట్రాండ్ రస్సెల్ నిర్వచనాలు లో ఉన్న మౌలిక భేదం ఏమిటి?

Q10 .చరిత్ర రచనలో ప్రొఫెసర్ షెనే సూచించిన సూత్రాలు వివరించండి?

## English

| | |
|---|---|
| **Section Id :** | 43901511 |
| **Section Number :** | 3 |
| **Section type :** | Offline |
| **Enable Mark as Answered Mark for Review and Clear Response :** | Yes |
| **Maximum Instruction Time :** | 0 |
| **Sub-Section Number :** | 1 |
| **Sub-Section Id :** | 43901512 |
| **Question Shuffling Allowed :** | No |
| **Is Section Default? :** | null |

**Question Number : 4 Question Id : 4390151204 Question Type : SUBJECTIVE Consider As Subjective : Yes Calculator : None Response**

Prepp
Your Personal Exams Guide

**Time : N.A Think Time : N.A Minimum Instruction Time : 0**

**Correct Marks : 30**

Write an essay in about 300 words on any one of the following topics.

a. Political Morality
b. The world is full of irritants

| | |
|---|---|
| **Sub-Section Number :** | 2 |
| **Sub-Section Id :** | 43901513 |
| **Question Shuffling Allowed :** | No |
| **Is Section Default? :** | null |

**Question Number : 5 Question Id : 4390151205 Question Type : SUBJECTIVE Consider As Subjective : Yes Calculator : None Response Time : N.A Think Time : N.A Minimum Instruction Time : 0**

**Correct Marks : 25**

Write a precis of the following paragraph in not more than 1/3 number of words of the whole passage. Also give an appropriate title. (150 Words)

When television is good, nothing—not the theatre, not the magazines or newspapers— nothing is better. But when television is bad, nothing is worse. I invite you to sit down in front of your television set when your station goes on the air and stay there without a book, magazine, or newspaper to distract you— and keep your eyes glued to that set until the station signs off. I can assure you that you will observe a vast wasteland. You will see a procession of game shows, audience participation shows, formula comedies, violence, and cartoons. And, endlessly, commercials—many screaming, cajoling, and offending.. True, you will see a few things you will enjoy. But they will be very, very few. And if you think I exaggerate, try it. Is there one person in this room who claims that broadcasting can't do better?. . . Why is so much of television so bad? I have heard many answers: demands of your advertisers; competition for ever higher ratings; the need always to attract a mass audience; the high cost of television programs; the insatiable appetite for programming material—these are some of them. Unquestionably these are tough problems not susceptible to easy answers. But I am not convinced that you have tried hard enough to solve them.
Certainly I hope you will agree that ratings should have little influence where children are concerned. And most young children today, believe it or not, spend as much time watching television as they do in the schoolroom. Is there no room on television to teach, to inform, to uplift, to stretch, to enlarge the capacities of our children? Is there no room for programs deepening their understanding of children in other lands? Is there no room for a children's news show explaining something about the world to them at their level of understanding? Is there no room for reading the great literature of the past, teaching them the great traditions of freedom? There are some fine children's shows, but they are drowned out in the massive doses of cartoons, violence, and more violence. Must these be your trademarks? Search your consciences and see if you cannot offer more to your young beneficiaries whose future you guide so many hours each and every day.
You will get no argument from me if you say that that people would more often prefer to be entertained than stimulated or informed. But your obligations are not satisfied if you look only to popularity as a test of what to broadcast. You must provide a wider range of choices, more diversity, more alternatives. It is not enough to cater to the nation's whims—you must also serve the nation's needs.

Prepp
Your Personal Exams Guide

# English Comprehension

**Section Id :** 43901512
**Section Number :** 4
**Section type :** Offline
**Enable Mark as Answered Mark for Review and Clear Response :** Yes
**Maximum Instruction Time :** 0
**Sub-Section Number :** 1
**Sub-Section Id :** 43901514
**Question Shuffling Allowed :** No
**Is Section Default? :** null

**Question Number : 6 Question Id : 4390151206 Question Type : SUBJECTIVE Consider As Subjective : Yes Calculator : None Response Time : N.A Think Time : N.A Minimum Instruction Time : 0**

**Correct Marks : 20**

Read the below passage carefully and answer the questions that follows:

The 15-year-old reporter deleted the data from her phone and packed up her guitar as she set out to meet a guerrilla fighter in Myanmar. The instrument was mostly a decoy, there to disguise her work as a journalist. She cleared the data from her phone to protect her sources in the event of an arrest.

Greeting the fighter, she took out the guitar and strummed an old Burmese tune, The Sound of the Crane. When she felt safe, she started her interview, quickly stashing the recording in a hidden folder on her phone after she was done. “Every time I go out to report, I always think that I might get arrested,” said Khaung, who works for the Burmese literary magazine Oway. Like the other journalists in Myanmar interviewed for this article, Khaung agreed to be interviewed only if her pen name was used, fearing repercussions from the military government.

Myanmar is now one of the world’s most dangerous places for journalists. For the first time, it is on track to be the top jailer of reporters, surpassing China this year. Fifty-seven reporters are in prison there, according to the Detained Myanmar Journalists Group, an advocacy organisation. At least 51 journalists are imprisoned in China, according to tallies from various rights groups.

Just two weeks after the military seized power in a coup last year, the junta in Myanmar created a new provision in its penal code called Section 505A, making it a crime to publish comments that “cause fear” or spread “false news.” Some of the country’s best known investigative outlets — including Myanmar Now, DVB, Khit Thit, 7 Days and Mizzima — have since had their licences revoked. Hundreds of journalists have fled. The reporters at Oway are now among the last remnants of a free press. “It is not easy to fight a gun with a pen, but I need to keep doing it,” said Aung Sett, the publication’s 22-year-old editor-in-chief, who spoke on the condition that his pen name be used.

Aung Sett, a third-year political science student at the University of Yangon, has been in hiding ever since the army issued a Section 505 arrest warrant against him. One of his partners, who was in charge of printing Oway, was shot and killed by soldiers while protesting the coup.

More than 140 journalists have been arrested since the military took power, mostly on charges related to Section 505A. Independent journalists

can no longer safely take out a camera or a notebook. Three reporters have been killed by soldiers, including one photojournalist who had covered a silent protest in the city of Yangon last December and was tortured to death while in custody.

Last month, the junta sentenced Htet Htet Khine, a freelance television presenter who worked for the BBC, to six years in prison with hard labour, saying her reporting amounted to “incitement and illegal association.”

And the crackdown has not been limited to domestic reporters. A military tribunal sentenced Japanese documentary filmmaker Toru Kubota, 26, to 10 years in prison last week. Kubota faced another trial on Wednesday on a charge of violating immigration laws. Danny Fenster, an American journalist who contributed to Myanmar Now, was sentenced to 11 years in prison before being released three days later after Bill Richardson, a former US diplomat, helped secure his freedom.

“The junta regime has effectively outlawed independent journalism in the country,” said Shawn Crispin, the senior Southeast Asia representative for the Committee to Protect Journalists. The media in Myanmar did once enjoy a semblance of independence.

Thein Sein, Myanmar’s former president, scrapped censorship laws in 2011 as part of a broad programme to open up the country and move it toward democracy. Creative expression flourished. Dozens of newspapers opened.

Oway is a biweekly publication that specialises in reporting on youth issues and politics and does in-depth features such as profiles of striking food delivery workers and attrition within the army. Nearly all its writers are in their 20s and 30s.

Q1. What is the main theme of the above passage?

Q2. How do the reporters manage interviewing guerrilla fighters?

Q3. Why is Myanmar now one of the world’s most dangerous places for journalists?

Q4. What did the military government do to stop the newspapers from reporting after seizing power ?

Q5. Name any four News agencies whose licences have been revoked.

Q6. Which newspaper is still in operation? What does it specialize in?

Q7. What did the new government of Burma do to the journalists?

Q8. What happened to a freelance television presenter who worked for the BBC? What was the charge against her?

Q9. Give two examples to show that it is not the domestic reporters alone who face the wrath of the government – foreign reporters are targeted as well.

Q10. How did the previous government of Burma make efforts to move to democracy?